RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 163 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 18-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

ధనముకూడబెట్టు తరములసరిపోవ
జ్ఞాన భిక్ష పెట్టు కాదు యనక
ధనము,జ్ఞానములను మనషికి వరములు
విజయలక్ష్మి వాక్కు వినర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

----------------------

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

## ఈవీఎంపై ఇక అభ్యర్థుల ఫోటోలు

- వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,

ఈవీఎం మిషన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల షోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు- మరొక అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు- ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్ మరింత పెద్దదిగా ప్రింట్ చేయడంతో పాటు- అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు- పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల -మిగతా 2 లో




## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

- పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి
- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



భోపాల్,

నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ -మిగతా 2 లో



## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

- కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)

పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు -మిగతా 2 లో



## సరైన సమయంలో కేసీఆర్ జనంలోకి వస్తారు

- జనం కూడా కెసిఆర్ రాక కోసం చూస్తున్నారు
- రీజిలన్ రింగ్ రోడ్డులో అలైన్ మార్పు కుంభకోణం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)

జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కెసిఆర్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా -మిగతా 2 లో

## ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

### సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

- దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ..ఫలితాల వెల్లడి
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి



హైదరాబాద్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)

ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు -మిగతా 2 లో







## ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

- చొరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్
- మండిపడ్డ కేంద్రహోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,

ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటుదారులను -మిగతా 2 లో



## ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

- గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడే ఎందుకు
- పేదలకు వైద్యం ఆపడం సరికాదు
- ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర,పొన్నం సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)

రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ -మిగతా 2 లో

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

### తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం




హైదరాబాద్,

తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యసాధన పార్టీగానామకరణం చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. -మిగతా 2 లో

## ఆర్టీసీలో 1,743 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

1000 డ్రైవర్లు, 743 శ్రామిక్ పోస్టులు



2 లో

## కొరవడిన అటవీశాఖ అధికారుల నియంత్రణ.

### జేబులు నింపుకుంటున్న అక్రమార్కులు

- కాగితాలకే పరిమితమైన వాల్టా కూలిపోతున్న అటవీ రక్షణ
- అక్రమార్కుల వసూళ్లకు బలి అవుతున్న అటవీ సంపద
- అటవీశాఖ కనుసైగలో విస్తరిస్తున్న కలప మాఫియా
- జరిమానా మాటలకే పరిమితం పెరుగుతున్న చెట్ల నరికివేత
- "నీలగిరి ఎక్స్ ప్రెస్ " ప్రత్యేక కథనం

హైదరాబాద్,సెప్టెంబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )

ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కల పెంపకం చేపడుతోంది. మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే సూత్రం కాస్త అధికారుల అలసత్వంతో టేబులు మీద తెరవని రికార్డులకే పరిమితమైంది. అటవీని రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం పకడ్బందీగా వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి -మిగతా 2 లో









## 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ




- జిఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట
- ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు
- ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

విశాఖపట్నం సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)

దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని -మిగతా 2 లో

## ఈవీఎంపై ఇక అభ్యర్థుల ఫోటోలు

(మొదటి తరువాయి)

నుంచి ప్రారంభిస్తున్నట్లు- చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961 లోని రూల్ 49ఇ నింబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్ లో ప్రింట్ చేయనున్నట్లు- ప్రకటించింది. ఇంతకు మందు లేయౌట్ బ్లాక్ అండ్ వైట్ లో ఉండేది. ఫోటోలు చిన్నవిగా అస్పష్టంగా ఉండేవి. ఇప్పుడు ఓటర్లకు ఎలంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు- పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు- పేర్కొంది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటైల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు , సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్ లో) ఉండేది. మార్చిన నిబంధనల ప్రకారం.. బ్యాలట్ కు సంబంధించి డిజైన్, లేయౌట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు- చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు- పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు- నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ప్రింట్ అవుతుందని తెలిపింది.

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

(మొదటి తరువాయి)

ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

(మొదటి తరువాయి)

అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళు న్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు- రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరిక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు- కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

## ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

(మొదటి తరువాయి)

కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు- చెప్పారు. సర్జికల్ స్ట్రయిక్స్ వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

## సరైన సమయంలో కెసిఆర్ జనంలోకి వస్తారు

(మొదటి తరువాయి)

అని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక పక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా? అన్నారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు.. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయని అన్నారు. కోర్టు తుది తీర్పువచ్చేదాక అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు. ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు.

## ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

### 1,743 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



హైదరాబాద్,
ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు 1000 డ్రైవర్లు, 743 శ్రామిక్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నది. అక్టోబర్ 8న ఉదయం 8గంటల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు వెల్లడించింది.అదేనెల 28 దరఖాస్తులకు చివరి గడువుగా నిర్ణయించినట్టు తెలిపింది. వివరాలకు www.tgprb.inవెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది.

## ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

(మొదటి తరువాయి)

మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ-పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జిఎస్టీ

(మొదటి తరువాయి)

అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జీఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు.అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జీఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జీఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జీఎస్టి ద్వారా రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టి తీసుకొచ్చామని అన్నారు. వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పును తెచ్చామని, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు- పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు- కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ- ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి పాత్ర పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

## ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

(మొదటి తరువాయి)

తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు- ప్రైవేటు- ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు- తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.100 కోట్లు- విడుదల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

## కొరవడిన అటవీశాఖ అధికారుల నియంత్రణ.

(మొదటి తరువాయి)

వేయాలంటే అటవీశాఖ, రెవెన్యూ శాఖ, సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అవేమీ లేకుండానే రాష్ట్రం లోని ఖమ్మం,యాదాద్రి భువనగిరి, జిల్లాల్లో కొందరు కేటూ గాళ్ళు ఏదెచ్ఛగా చెట్లకు నరికి సొమ్ము చేసుకుంటున్నారు. ఖమ్మం రూరల్ మండలంలో కట్టెల మండీలకు చెందిన కర్ర వ్యాపారస్తులు, ఇటుక బట్టీల వ్యాపారస్తులు అక్రమార్కుల అవతారమెత్తి తిరుమలాయపాలెం మండలాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. మండలపరిధిలోని తిరుమలాయపాలెం, వెదుళ్లచెరువు, పిండిప్రోలు, తెట్టెలపాడు, గోపాలపురం, దమ్మాయిగూడెం, బీరోలు, చంద్రు తండా, మహ్మదాపురం, సుబ్లేడు గ్రామాలతో పాటు చుట్టు పక్కల తాండలలో కూలీల ద్వారా చెట్లను నరికి వేసి వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలకు యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. సాయంత్రం టైం ఆరు దాటితే చాలు మండలంలో



వివిధ గ్రామాలలో నరికిన కలపను అక్రమార్కులు దర్జాగా వాహనాల ద్వారా ఖమ్మం వైపు రవాణా చేస్తుంటారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మోటకొండూరు మండల పరిధిలోనీ వర్టూరు గ్రామం లో ప్రభుత్వ భూమి లో చెట్లు నరికిన అధికారులు మంత్రం తూ.. తూ మంత్రంగా వచ్చి వెళ్తున్నారు. జరిమానా వేస్తాం అంటూ చెబుతూ బుకాయిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వ పార్టీ, నాయకుల అండదండలతో చర్యలు చేసుకోకుండా చెట్ల నరికివేతపై అటవీ శాఖ అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు.

దీంతో చూసి చూడనట్టు ఉంటున్న సంబంధిత అధికారుల తీరుకు వాల్టా చట్టం సైతం నీరుగారుతోంది. వేప, తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. ఇళ్లలో ఉన్న చెట్లు మొదలు, వ్యవసాయ క్షేత్రంలో, గుట్టలలో రోడ్డు వైపు పెరిగిన వృక్షాలను నరుకుతున్నారు. జోరుగా సాగుతున్న అక్రమ కలప రవాణా అధికారుల కనుసైగలోనే జరుగుతుందాని మండల ప్రజలు సైతం చెవులు గొరుకుంటున్నారు. అధికారుల నియంత్రణ కొరవడి విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అధిక ధరలకు కలపను విక్రయాలు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అటవిశాఖ అధికారులు స్పందించి అక్రమార్కుల జోరును అడ్డుకుంటారా లేదో వేచి చూద్దాం.

### 2025 సెప్టెంబర్ 18, గురువారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
భాద్రపద, కృష్ణ పక్షం
**తిథి**
ద్వాదశి: Sep 17 11:39 PM - Sep 18 11:24 PM
త్రయోదశి: Sep 18 11:24 PM - Sep 19 11:37 PM
**నక్షత్రం**
పుష్య: Sep 17 6:26 AM - Sep 18 6:32 AM
ఆశ్లేష: Sep 18 6:32 AM - Sep 19 7:05 AM
**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: 4:32 - 5:20 AM
అభిజిత్ ముహూర్తం: 11:46 AM - 12:34 PM
అమృతకాలం: 5:27 - 7:05 AM
**అశుభ సమయాలు**
రాహుకాలం: 1:40 - 3:11 PM
యమగండం: 6:08 - 7:38 AM
దుర్ముహూర్తం: 10:09 - 10:57 AM 2:59 - 3:47 PM
వర్జ్యం: 7:38 - 9:16PM

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**ప్రధాని మోదీ 75వ జన్మదిన వేడుకలు**
**- విశ్వకర్మ జయంతి**
**- విద్యార్థులకు మిఠాయిల పంపిణీ**



**మాడుగుల, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి వద్ద సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు, ప్రపంచ నిర్మాణానికి ఆద్య శిల్పిగా గుర్తింపు పొందిన విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి, స్పెషల్ అధికారి, బీజేపీ మండల అధ్యక్షులు పెద్దయ్య యాదవ్, నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు దండు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిల్ మెంబర్ సూదిని శివరాం రెడ్డి, మండల బీజేపీ సీనియర్ నాయకుడు తెలుకుంట్ల సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు తుమ్మెటి వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎర్కలి కాటం గౌడ్, జక్కుల జంగయ్య యాదవ్, మట్ట వెంకటేష్, సిరగోని జంగయ్య, ఈర్లపల్లి మధు, మండల ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీనివాస్ గౌడ్, పేర్ల హరీష్ రెడ్డి, మండల కార్యదర్శులు మదాసు వెంకటయ్య, కాగుల విష్ణు, కార్యవర్గ సభ్యులు ఈరమల్ల శ్రీను గౌడ్, జమలాపురం రామ్ కిషన్, అశోక్, భూపెష్ చారి, రవి నాయక్, గోరేటి వెంకన్న, ఆదిమల్ల గిరి, యాచరపు రాములు, బెల్లం కొండ కృష్ణ, ఈర్లపల్లి శ్రీకాంత్, మెట్టు కృష్ణ, శివ తదితర కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాభవన్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి**



**మానకొండూర్, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మానకొండూర్ నియోజకవర్గంలోని ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన తెలంగాణలో ఇప్పుడు అసలైన ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగుతోంది. హైదరాబాద్ సంస్థానం భారతావనిలో విలీనమైన చారిత్రక రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక" అని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజలకు, మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు ఆయన ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ నాయకులు బండి మల్లేశం, అలువాల కుమార్, పెంట వినోద్ కుమార్, వేల్పుల మధు, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, బి. రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**-స్వేచ్ఛా పోరాట యోధులకు ఘన నివాళి**
**-జాతీయ జెండా ఆవిష్కరణ**



**తెలకపల్లి, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలకపల్లి మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ వద్ద స్పెషల్ ఆఫీసర్ ఎం.పి.ఓ వెంకటయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆత్మగౌరవం లేక, సాగు భూమిలేక, ఆకలికేకలతో వెట్టిచాకిరి నమ్ముకున్న బీద ప్రజల కోసం సాగిన పోరాటమే ఈ రోజు గుర్తు చేస్తోంది. నిజాం ప్రభుత్వాన్ని గద్దె దించి, రజాకార్ల అరాచక పాలనను ఎదుర్కొని, తెలంగాణ గడ్డపై సాయుధ పోరాటానికి ముందుండి నడిపిన దొడ్డి కొమరయ్య, విసునూరి రామచంద్రారెడ్డి వంటి యోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన రోజు ఇది. బానిస సంకెళ్ల నుంచి విముక్తి పొందిన స్వేచ్ఛా జీవితం ఈ రోజు ప్రారంభమైంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం







**రంగారెడ్డి, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత సమాఖ్యలో తెలంగాణ విలీనమైన సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి . ఈసందర్భంగా అమరవీరులను స్మరించుకోనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయల సంస్థల పూర్వాధ్యక్షులు సత్తు వెంకటరమణారెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత ప్రధాని నరేంద్ర దామోదరదాస్ మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని గన్యాగుల గ్రామంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రధాన కార్యదర్శి గోపాల బాలమల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జమ్ముల చంద్రశేఖర్ రెడ్డి, కుర్వేటి బసవయ్య, బక్క అశోక్, బక్క అరవింద్ కుమార్, కుర్వ పెద్ద రాజు, కొమ్మిడి మాసిరెడ్డి, కాల్వ దామోదర్ రెడ్డి, జమ్ముల దయాకర్ రెడ్డి, తెప్ప బక్కన్న, బక్క శింగయ్య, నడిమింటి పెద్ద లక్ష్మయ్య, బిజినెపల్లి శేఖర్, గ్రామ బీజేపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా సేవా కార్యక్రమం**
**-16 మందికి ఆపరేషన్ ఎంపిక**



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతిని పురస్కరించుకొని అడవిదేవులపల్లి గ్రామంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వందమందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, 16 మంది రోగులు శస్త్రచికిత్సకు ఎంపికయ్యారు. వీరికి హైదరాబాద్ నానక్ రామ్ గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని శంకర్ కంటి వైద్యశాల ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్, అద్దాలు, డ్రాప్స్, మందులు అందించనున్నారు. ఈ సేవా కార్యక్రమంలో శంకర్ కంటి ఆసుపత్రి వైద్య బృందం, సత్యసాయి బాబా నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా సేవాదళ్ ఇంచార్జ్ డివి రెడ్డి, శ్రీధర్, కూరాకుల రవీంద్రనాథ్, అల్లాని కోటయ్య, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**జాతీయ జెండా ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహా**



**ఆమనగల్, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జాతీయ పతాకాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాచరిక పాలన నుండి ప్రజాస్వామ్య పరిపాలన దశకు తెలంగాణ సమాజం పరివర్తన చెందిన చారిత్రక రోజు ఇది. సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన శుభదినం" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వస్పూల శ్రీశైలం, అజీమ్, జంగయ్య గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి ఉపాధ్యక్షులు షాబుద్దీన్, మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, మార్కెట్ స్టాఫ్ కిచ్చా నాయక్, వినోద్, శరత్, శంకర్, కండే భాస్కర్, రాములు, సోషల్ మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ యోజనతో లబ్ధిపొందుతున్న కళాకారులు




**వనపర్తి, సెప్టెంబర్ 17:( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీ బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ - సృష్టికర్త విశ్వకర్మ జయంతి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు, తెలంగాణ విమోచన దినోత్సవం ఒకే రోజున జరుపుకోవడం గర్వకారణమన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తిదారులకు లక్ష రూపాయల రుణం, ట్రైనింగ్ సమయంలో రోజుకు వెయ్యి రూపాయల భత్యం, 15 వేల రూపాయల టూల్ కిట్ అందించడం ద్వారా వృత్తిదారుల అభివృద్ధి సాధ్యమవుతోందని తెలిపారు. వనపర్తిలో ఈ పథకం కింద 64 మందికి టూల్ కిట్లు అందజేయబడ్డాయి. లబ్ధిదారులు వెంకటేశ్వర చారి, ఆంజనేయ ఆచారి, లింగం చారి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు మోహన్ సాగర్ రాములు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**జాతీయ పతాక ఆవిష్కరణ, మోదీ జన్మదిన వేడుకలు, రక్తదాన శిబిరం, విశ్వకర్మ జయంతి**



**మానకొండూర్, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మానకొండూర్ మండలంలోని మానకొండూర్, లక్ష్మీపూర్, గంగిపల్లి, గట్టుదుద్దనపల్లి, దేవంపల్లి, ఈదులగట్టపల్లి, చెంజర్ల, పచ్చునూర్, అన్నారం, కొండపల్కల, వన్నారం గ్రామాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదే సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, విశ్వకర్మ జయంతిని ఘనంగా జరిపారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఖ్యాతిని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నబోయిన ఓదెలు, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి హాజరై, "కారణజన్ముడు నరేంద్ర మోదీ గారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, దేశానికి మరిన్ని సేవలు చేయాలని" ఆకాంక్షించారు. రక్తదానం చేసిన కార్యకర్తలు: కంది రాజిరెడ్డి, తాళ్లపల్లి సంపత్, గూడ వినోద్, మద్దివేని వెంకటేష్, కొమిర ప్రణయ్, ముద్దసాని వెంకట రాజిరెడ్డి, జంగిలి రాకేష్, గుండేటి లక్ష్మీనారాయణ, దొంగల శ్రీధర్, సింగారపు వేణు, గట్టుష్. వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపాక ప్రవీణ్, అప్పాని తిరుపతి, మొగిలి శ్రీనివాస్, రావుల శంకరాచారి, బోంగోని శ్రీనివాస్ గౌడ్, సొన్నకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, భాషబోయిన ప్రదీప్ యాదవ్, అడప రవి, ఆరెల్లి శ్రీహరి, మీసా రమణయ్య, తాదూరి కిరణ్ రెడ్డి, రంగు సంపత్ గౌడ్, గాడిచర్ల భూమయ్య, వాసాల భానుచందర్, కనుకుంట్ల కొండయ్య, కొంద్ర వరప్రసాద్, పిన్నింటి రాజేందర్ రెడ్డి, నందగిరి బలరాం, ఉడత దేవేందర్, ఆళ్ల రాజగోపాల్ రెడ్డి, వుషకోయిల శ్రీనివాస్, కోల శ్రీనివాస్, మీస రాజేష్, వైద వైదిక్, రాజు, గంగాదేవి శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**-జాతీయ పతాక ఆవిష్కరణ**
**- మోదీ జన్మదినం సందర్భంగా రక్తదానం**



**యాచారం, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన సెప్టెంబర్ 17న యాచారం మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "1948లో నిజాం నిరంకుశ పాలనకు తెరపడిన రోజు ఇది. రజాకార్ల ఆగడాలకు చెక్ పెట్టిన పర్వదినం. సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయింది. నేడు ప్రధాని మోదీ గారు ఆ కలలను నిజం చేస్తూ దేశాన్ని ప్రపంచంలో గౌరవనీయ స్థాయికి తీసుకెళ్తున్నారు" అని పేర్కొన్నారు. అనంతరం ప్రధాని మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన శిబిరం నిర్వహించగా 25 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ, "ఆపరేషన్ పోలో ద్వారా పటేల్ సమర్థతతో తెలంగాణకు స్వేచ్ఛ లభించింది. ఇప్పుడు మోదీ గారు అదే దిశగా దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారు" అని అన్నారుకార్యక్రమంలో మేకల యాదగిరి రెడ్డి, నాగిని యాదయ్య, ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, తాంద్ర రవీందర్, కొండా మధుకర్ రెడ్డి, ఆంబోజి జగదీశ్ యాదవ్, గొల్లపల్లి జంగయ్య గౌడ్, కుమ్మరి గూడెం పురుషోత్తం, రాయకంటి విజయ్ కుమార్, పల్లపు నరేష్, మాధం జంగయ్య, నాయిని పాండు రంగా రెడ్డి, ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, దేవరకొండ ఈశ్వర్, బొక్క బాలవర్ధన్ రెడ్డి, గౌర లక్ష్మన్, నడుకుడి కృష్ణ, పత్తి రాజు, బొడ్డు బాష, సాటు మల్లేష్, కుంటి రాజు యాదవ్, నీలం రమేష్, కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి, గంగల శ్రీశైలం, మారగోని శేఖర్, పుప్పాల శాంతి కుమార్, బూతరాజు నాగరాజు, యెడల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి. చిలుక మధుసూదన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం , సెప్టెంబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి, ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17 అని, అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవమని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం వద్ద ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమని వెల్లడించారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని అన్నారు. నిజాం నియంతృత్వంపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయమే ఈ రోజు మనం అనుభవిస్తోన్న ప్రజాస్వామ్యమన్నారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని కొనియాడారు. 1948, సెప్టెంబర్ 17 ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేశారన్నారు. స్వేచ్ఛ మన జీవన విధానమని, ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనదన్నారు. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు , అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన

**-అవమానానికి నిరసనగా దళిత సంఘాల ఆందోళన**



**అచ్చంపేట, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పార్టీ జెండాలు, తోరణాలు కట్టడాన్ని నిరసిస్తూ దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికే స్థానికంగా ఏ పార్టీ జెండాలు, తోరణాలు విగ్రహానికి కట్టకూడదని తీర్మానం చేసినప్పటికీ, కొంతమంది పార్టీ కార్యకర్తలు విగ్రహం చుట్టూ భారీగా జెండాలు, తోరణాలు ఏర్పాటు చేయడం దళిత సంఘాల ఆగ్రహానికి దారితీసింది. ఈ సందర్భంగా దళిత ప్రజాసంఘాల డివిజన్ అధ్యక్షుడు పాతుకుల శ్రీశైలం, అంతటి రామకృష్ణ, కొంకి విజయ్, ఆనందు హరిచంద్ర, కుంద మల్లికార్జున, గోపాల్ తదితర నాయకులు పాల్గొని, "రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారిని అవమానించే చర్యలను తక్షణం నిలిపివేయాలి" అని డిమాండ్ చేశారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం, మోడీ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, సెప్టెంబర్17(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కరీంనగర్ సెంట్రల్ జోన్‌లో జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని స్థానిక కమాన్ కూడలిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో వల్లభాయ్ పటేల్ గారి కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వైశ్య భవన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, బంగారు రాజేంద్రప్రసాద్, గుజ్జ శ్రీనివాస్, కళ్లెం వాసుదేవ రెడ్డి, బొడ్ల శ్రీరాములు, కూర మహిపాల్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, జంగలపల్లి కుమార్, రవి యాదవ్, ఆంజనేయులు, తిరుమల్, రాము తదితరులు పాల్గొన్నారు.

# లోయపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో - ప్రధాని మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమం**



**మంచాల్, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచాల్ మండలంలోని లోయపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి, "దేశ అభ్యున్నతి కోసం మోదీ గారు చూపుతున్న నాయకత్వం ప్రజలకు ప్రేరణ. ఆయనకు సుదీర్ఘ ఆయుష్షు, ఆరోగ్యం కలగాలని మనసారా కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు. మండల విద్యా అధికారి రాందాస్ విద్యార్థులకు పోషకాహార విలువలపై అవగాహన కల్పిస్తూ, "ఆహార శ్రద్ధ వల్ల శారీరక అభివృద్ధి కలుగుతుంది. కంటి సమస్యలు నివారించవచ్చు" అని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వింజమూర్ వెంకట రెడ్డి, లోయపల్లి జెడ్పిహెచ్‌ఎస్ ప్రిన్సిపాల్ సాంబయ్య, సాధురం ఐ హాస్పిటల్ ఎంఎస్ రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పోలగొని కొండల్, మండల ప్రధాన కార్యదర్శి కారింగు రాజు, బీజేవైఎం అధ్యక్షులు బండి రాజు, మాజీ వార్డు సభ్యులు పొలగొని రామచంద్రం, కావలి వెంకటయ్య, శక్తి కేంద్రం ఇంచార్జి కలగొని శేఖర్, మాజీ కన్వీనర్ మోర శ్రీశైలం, బూత్ అధ్యక్షులు చెరుకు శివ, బీజేపీ నాయకులు కలగొని నరసింహ, కొప్పుల జనార్ధన్, భాను, కుమార్, నితిన్, జగదీష్, జన సందేశ్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**మంచాల్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మంచాల్ మండలంలోని లోయపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారుఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పోలగొని కొండల్, మండల ప్రధాన కార్యదర్శి కారింగు రాజు, బీజేవైఎం అధ్యక్షులు బండి రాజు, మాజీ వార్డు సభ్యులు పొలగొని రామచంద్రం, కావలి వెంకటయ్య, అంబేద్కర్ జానోజి, బొడ్డుపల్లి శంకర్, నాగరాజు, కర్నాటి సురేష్, వెంకటాచారి, కలగొని శేఖర్, మోర శ్రీశైలం, చెరుకు శివ, కలగొని నరసింహ, కొప్పుల జనార్ధన్, భాను, కుమార్, హేమంత్, నితిన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోదీ జన్మదిన వేడుక

**- మహిళా సిబ్బందికి చీరల పంపిణీ**
**-భూమన్నగరి జనకిరాం గౌడ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**



**తూప్రాన్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగరి జనకిరాం గౌడ్ ఆధ్వర్యంలో హౌస్‌కీపింగ్ మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోదీ సేవలను గుర్తు చేస్తూ, ఆయన నాయకత్వంలో దేశ అభివృద్ధి, పథకాల అమలు, ఆధ్యాత్మిక ప్రాజెక్టుల ప్రస్తావన చేశారు. కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సంఘ యాదగిరి, సీనియర్ నాయకులు జంగంపేట సాయిబాబా గౌడ్, పోతరాజు శరత్, సచిన్ గౌడ్, బాబు, సిద్ధిరాములు యాదవ్, రావెల్లి నవీన్, పశువుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నన్నూరు శ్రీ కోదండ రామస్వామి పూజలు ప్రారంభం...

**ఓర్వకల్లు సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)** నన్నూరు గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయం నందు 11వందల ఏకాదశి సందర్భంగా మొదటి రోజు కోదండ రామ భజన బృందం వారిచే ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో బుధవారం మహా యజ్ఞము గణపతి పూజ ప్రారంభించారు. కలశ స్థాపన, బ్రాహ్మిణుల వృత్తికరణలు,పంచసూక్తములు, స్వామివారికి అభిషేకము, ఆకు పూజ, హెూమము, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, టిడిపి నాయకులు బి.విశ్వేశ్వరరెడ్డి , తలారి విజేయుడు , మరియు భజన బృంద సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి

**-జెండా ఆవిష్కరణ**
**- శిల్పకళకు ఘన నివాళి**



**ఎలిగేడు, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు శివపల్లి రాజేశం చారి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు గర్రపల్లి రాజేశం చారి ముఖ్య అతిథులుగా హాజరై, "విశ్వకర్మ చెక్కిన శిల్పాలు సృజనాత్మకతకు నిదర్శనం. శిల్పకళలో జీవం ఉట్టిపడుతూ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటికొండ అనిల్ చారి, మండల ఉపాధ్యక్షులు కసువొజ్వలజుల సత్యనారాయణ చారి, గ్రామ అధ్యక్షులు తాటికొండ కృష్ణ చారి, మండల ముఖ్య సలహాదారులు మడుపు ఆనంద చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగిరి అనిల్ కుమార్ చారి, సుల్తాన్పూర్ గ్రామ అధ్యక్షులు సురేందర్ చారి పాల్గొన్నారు. అలాగే కోటగిరి మురళి చారి, మడుపు తిరుపతి చారి, తాటికొండ సత్యనారాయణ చారి, తాటికొండ వీరేశం చారి, తాటికొండ సాగర్ చారి, విద్యాసాగర్ చారి, రంగు దయానందం చారి, తంగళ్ళపల్లి కనుక చారి, బాపు చారి, తాటికొండ నందా చారి, మడుపు విజేందర్ చారి, నరేంద్ర చారి, బ్రహ్మోజు మధుచారి, తాటికొండ వినయ్ చారి, అనిల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**-ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ**
**- అమరులకు ఘన నివాళి**


ఎలిగేడు గ్రామపంచాయతీలో జెండా ఆవిష్కరిస్తున్న కార్యదర్శి అంజలి

**ఎలిగేడు, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎలిగేడు మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో యాకన్న, ఎంపీడీవో కార్యాలయంలో భాస్కరరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై మధుకర్, పిహెచ్సిలో డాక్టర్ నిస్సి క్రిస్టినా, వెటర్నరీ హాస్పిటల్లో డాక్టర్ ఝాన్సీ, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ నరేంద్ర చారి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, "ఆనాటి వీరుల త్యాగఫలంగా తెలంగాణలో ప్రజాస్వామ్య వాతావరణం ఏర్పడింది. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా పాలనను మరింత బలోపేతం చేయాలి" అని పేర్కొన్నారు.

# ఎలిగేడులో సేవా పక్వాడ్ అభియాన్ కార్యశాల

**మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలకు శ్రీకారం**



**ఎలిగేడు, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు ఎలిగేడు మండల కేంద్రంలో బుధవారం సేవా పక్వాడ్ అభియాన్ కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు "సేవే లక్ష్యం" నినాదంతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో చౌదరి తిరుపతి యాదవ్ రక్తదానం చేసి సేవా పక్వాడ్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గాదే రంజిత్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు గర్రెపల్లి నారాయణస్వామి, సేవా పక్వాడ్ మండల కన్వీనర్ చౌదరి తిరుపతి యాదవ్, కోకన్వీనర్లు అడ్డగుంట తిరుపతి, ఆసం పెల్లి రవి, గుజ్జుల మల్లారెడ్డి, మల్లారపు అంజయ్య, కొత్తిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, రాయపాక మనోహర్, కీర్తి లింగమూర్తి, కోడూరు శ్రీనివాస్, రాజయ్య, సురేందర్ రెడ్డి, గంగయ్య, పరశురామ్ గౌడ్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్తగా వహించాలి....

**ఓర్వకల్లు సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల పరిధిలోని నన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం ప్రారంభోత్సవం సందర్భంగా కె.తిప్పన్న ఎంపీపీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం గురించి హాజరైన మహిళలకు మరియు గ్రామ ప్రజలకు వారి ఆరోగ్యం పట్ల తీసుకోన వలసిన జాగ్రత్తల గురించి తెలియజేసారు. కర్నూల్ జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నన్నూర్ వైద్యాధికారి నాగ రాజు మాట్లాడుతూ స్త్రీలు వారి ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్త వహించాలని, వారు ఆరోగ్యంగా వుంటే వారి కుటుంభం మరియు దేశ భవిష్యత్ ప్రకాసవంతంగా ఆరోగ్యంగా ఉంటుందని తెలిజేసారు.

# ఆరోగ్యానికి చిరు ధాన్యాలు అద్భుత వరం

**-కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**




**రంగారెడ్డి, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిరిసంపదగా చిరు ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని జిల్లా కలెక్టర్ శ్రీ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సముదాయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చిరు ధాన్యాలు - ఆహార పదార్థాల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తృణ ధాన్యాల్లో అధికంగా ప్రోటీన్లు, పోషకాలు ఉండటంతో ఇవి మాంసాహారానికి సమానమైన శక్తిని అందిస్తాయని తెలిపారు. రోజువారీ ఆహారంలో చిరు ధాన్యాలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్ఓ శ్రీమతి సంగీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి ఉష, సీపీఓ శ్రీ సామ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శిల్ప కళాకారులకు ప్రభుత్వ చేయూత

**-కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**




**రంగారెడ్డి, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వృత్తి నైపుణ్యానికి ప్రతీకగా విశ్వకర్మలు నిలుస్తారని జిల్లా కలెక్టర్ శ్రీ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ఒక రాతికి రూపం కల్పించి దేవుని శిల్పాన్ని తీర్చిదిద్దే విశ్వకర్మలు తమ వృత్తి నైపుణ్యాన్ని చూపుతారు. అలాంటి శిల్ప కళాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాల ద్వారా చేయూతనిస్తున్నాయి. పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశ్వకర్మలు తార్కాణం" అని పేర్కొన్నారు. అర్హులైన అన్ని వృత్తుల వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ఓ శ్రీమతి సంగీత, డీసీపీ శ్రీమతి సునీత రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కేశురాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ పట్టణంలోని చింతకుంటలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారదాసు లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చేపల వ్యాపారి అదృశ్యం

**తెలకపల్లి మండలంలో మిస్సింగ్ కేసు నమోదు**

**తెలకపల్లి,సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన చేపల వ్యాపారి అజమోని వెంకటేష్ (31) అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. చేపల వ్యాపారంలో నష్టాలు రావడంతో మానసికంగా బాధపడుతున్న వెంకటేష్ ఈ నెల 13వ తేదీ ఉదయం ఇంట్లోని వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయినట్లు ఎస్సై బి. నరేష్ తెలిపారు. మంగళవారం అతని తల్లి తిరుపతమ్మ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**-ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ**
**- కాంగ్రెస్ పాలనపై ప్రశంసలు**



**అచ్చంపేట, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జాతీయ పతాకాన్ని గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారుల త్యాగఫలంగా ఏర్పడింది. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని అనేక పథకాలను అమలు చేస్తోంది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలన సాగుతోంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**జాతీయ పతాక ఆవిష్కరించిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**



**కామారెడ్డి, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజా పాలనకు శ్రీకారం చుట్టారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు" అని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని, దీనికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**రంగారెడ్డి, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసిన ఈ వేడుకలకు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "ప్రజాపాలన దినోత్సవం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ప్రముఖులు, అధికారులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలక మధుసూధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ సి. నారాయణ రెడ్డి, మహేశ్వరం డీసీపీ శ్రీమతి సునీత రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా దుగ్యాల సంతోష్ రావు పుట్టినరోజు వేడుకలు



**ఎలిగేడు, సెప్టెంబర్ 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విధేయుడిగా ఆయనకు యూత్ నాయకులు పురుషోత్తం అజయ్ గౌడ్, కవ్వంపల్లి అజయ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి, సీట్ల పంపిణీ చేశారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న సంతోష్ రావు గారు ఉన్నత పదవులు పొందాలని యూత్ నాయకులు ఆకాంక్షించారు.

# మోదీ జన్మదినం సందర్భంగా ఎండబెట్లలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం

-చెవ్వ కుటుంబం సేవా కార్యక్రమం
- మహిళలకు స్వయం ఉపాధికి మార్గం





**ఎండబెట్ల, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం, తెలంగాణ విమోచన దినం, విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఎండబెట్ల గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చెవ్వ కళావతమ్మ, జగదీశ్వరయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు చెవ్వ ప్రమోద్ కుమార్, శ్రీధర్ కోడళ్ళు మానస, వనజ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామ రోడ్డు వెంట డప్పులతో నాయకులను ఆహ్వానిస్తూ మోదీ జన్మదినాన్ని ఉత్సవంగా జరిపారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళి అర్పించారు.జిల్లా అధ్యక్షుడు వేముల నరేంద్ర రావు రిబ్బన్ కట్ చేసి శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. "మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్తోంది. అనేక పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందుతున్నాయి" అని పేర్కొన్నారు.బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి విమోచన దినం చరిత్రను వివరించగా, చెవ్వ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ "మోదీ చతురత, ముందుచూపుతో దేశం గొప్ప స్థితిలో ఉంది. ప్రపంచ దేశాలు భారత సంస్కృతి, సంప్రదాయాలపై చర్చిస్తున్నాయి. మహిళలకు శిక్షణా కేంద్రం ఎల్లవేళలా అండగా ఉంటుంది. వారు స్వయం ఉపాధి సాధించి ఉన్నత స్థాయికి చేరాలని కోరుతున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, మాజీ జిల్లా జనరల్ సెక్రటరీ రాజవర్ధన్ రెడ్డి, తాడూరు మండల అధ్యక్షుడు చిల సుదర్శన్, కిసాన్ మోర్చా కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకుడు రాము, బూత్ అధ్యక్షుడు రాజు, బాలస్వామి, నిరంజన్, శేఖర్, పవన్, శివ, మల్లేష్, నరేష్, సంతోష్, అక్షయ్, మానస, భగవతి, చిట్టెక్క, నవిత, పావని, భాగ్యమ్మ, అర్చన, శిరీష, మమత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మాల్ లో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, వారోత్సవాలు




**యాచారం,సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నైజాం రజాకారులకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భావి తరాలకు ఆదర్శమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చే వరకు సిపిఎం అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ చందు నాయక్, మాల్ శాఖ కార్యదర్శి బట్టు సత్యనారాయణ, పార్టీ నాయకులు ఎమ్మె అయిలయ్య, కందుల శ్రీరాములు ,సాయికుమార్, రాములు, భూషణ్ ,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ప్రజా పాలన దినోత్సవం

-జాతీయ పతాక ఆవిష్కరణ
- ఉద్యోగ సంఘాల నేతల సందేశం



**కరీంనగర్, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మహనీయులు ప్రాణత్యాగం చేసి సాధించిన స్వేచ్ఛను గుర్తు చేసుకుంటూ ప్రజా పాలన జాతీయ దినోత్సవాన్ని కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. "ప్రజాస్వామ్య పరిరక్షణలో అందరం ఏకతాటిపై నడవాలి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, రైతు భీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మహాలక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు వంటి పథకాలు ప్రజల అభ్యున్నతికి దోహదపడుతున్నాయి" అని పేర్కొన్నారు. తరువాత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మడిపల్లి కాళీచరణ్, సంఘము లక్ష్మణ్ రావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, రాగి శ్రీనివాస్, ఒంటెల రవీందర్ రెడ్డి, ఒంటెల ప్రసాద్ రెడ్డి, గంగారపు రమేష్, ఏ.వి. రాజేశ్వరరావు, కోట రామస్వామి, శంకర్, పెండ్యాల కేశవరెడ్డి, లింగయ్య, కొండయ్య, నగేష్, అస్గర్, అల్లే శ్రీనివాస్, కాంతయ్య, పవన్, కమలాకర్, తిరుమల్, కరుణాకర్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమాజానికి అంగన్వాడీ టీచర్లే బలమైన ఆధారం

-ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఎల్.ఎం.డీ కాలనీలో మహిళా ప్రాంగణంలో పోషణ మాసోత్సవ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "శారీరక, మానసిక ఆరోగ్యానికి అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకం. వారి సేవలే ఆరోగ్యవంతమైన సమాజానికి బలమైన ఆధారం" అని పేర్కొన్నారు. ప్రజల్లో అపనమ్మకాన్ని తొలగించి, అంగన్వాడీ కేంద్రాలపై విశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పనిచేస్తున్న ఈ కేంద్రాలకు ప్రచార అవసరం లేదని, టీచర్ల పనితీరే ప్రచార సాధనమని చెప్పారు. చిన్నారులకు పోషకాహారం అందించేందుకు కోడి గుడ్లు, కూరగాయలు, ఆకుకూరలు విరివిగా ఇవ్వాలని సూచించారు. పోషణ మాసాన్ని సంవత్సరం పొడవునా కొనసాగించాలని, ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని తెలిపారు.అనంతరం పోస్టర్ ఆవిష్కరించి, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం. సరస్వతి, మేనేజర్ సుధారాణి, సీడీపీవో శ్రీలత, తహశీల్దార్ కె. శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ పుల్లారావు, మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సూక్ష్మజీవులపై అవగాహనతోనే అభివృద్ధి: ప్రిన్సిపాల్ వరలక్ష్మి



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఫర్ ఉమెన్ (ఆటోనమస్) లో అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవం 2025 సందర్భంగా మైక్రోబయాలజీ, బోటనీ, జూవాలజీ విభాగాలు సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించాయి. ప్రిన్సిపాల్ ప్రొ. డి. వరలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై "సూక్ష్మజీవులు ఆరోగ్యం, పర్యావరణం, పరిశోధనల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి" అని విద్యార్థులకు వివరించారు. గౌరవ అతిథిగా అకాడమిక్ కోఆర్డినేటర్ డా. నల్ల మనోజ్ కుమార్ మాట్లాడుతూ "సూక్ష్మజీవులు పరిశ్రమలకు వరం, బయోటెక్నాలజీ ఉత్పత్తుల్లో వినియోగం విశేషం" అని తెలిపారు. హానికరమైనవే కాకుండా ప్రయోజనకర సూక్ష్మజీవులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ అతియా, అనిత, డా. ఆర్. దేవేందర్, తిరుపతి, రమ్య, మౌనిక కౌర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు చార్టు ప్రదర్శనలు, వ్యాసరచన, ఎలోక్యూషన్ పోటీలు నిర్వహించారు. బటర్ మిల్క్, ప్రోబయోటిక్ బీట్‌రూట్, అల్లం పానియాలు తయారు చేసి అందరికి పంచారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఘనంగా జాతీయ కార్మిక దినోత్సవం



**కరీంనగర్,సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
విశ్వకర్మ జయంతి సందర్భంగా జాతీయ కార్మిక దినోత్సవంను భారతీయ మెడికల్ & సేల్స్ ప్రతినిధుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పప్పుల సురేష్ మాట్లాడుతూ ృ "విశ్వకర్మ మొట్టమొదటి ఇంజనీరు, సమస్త పనిముట్ల సృష్టికర్త. శ్రామిక వర్గానికి ఆది దేవుడు. శ్రమకు, సృజనాత్మకతకు, నైపుణ్యానికి ప్రాధాన్యతనిస్తూ, కష్టపడి పనిచేసే ప్రతి కార్మికున్ని గౌరవించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 17ను అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు పసుల శ్రావణ్, తొర్తి శ్రీనివాస్, నాయకులు దర్శనాల శివ, మధు, దేవరనేని మహేందర్ రావు, విక్రమ్, గుర్రం వెంకటేష్, రవి శ్రీనివాస్, బేక్కం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని సుడా కార్యాలయంలో జాతీయ జెండాను సుడా చైర్మన్ శ్రీ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుడా వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్, కార్యాలయ అధికారులు, సిబ్బంది కలిసి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి దేశభక్తి సందేశాన్ని ప్రజలకు అందించారు.

## పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం




**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కమీషనరేట్ క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐ.పి.ఎస్. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కమీషనరేట్ పోలీస్ కార్యాలయం (సిపిఓ) లో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ భీం రావు, ఎసీపీ శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ జి, వెంకటస్వామి, విజయ కుమార్, వేణుగోపాల్, యాదగిరి స్వామి, కమీషనరేట్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, వివిధ విభాగాల సూపరిండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

-గీత భక్తి సమాజం ఆధ్వర్యంలో పారాయణం
- వెంకటేశ్వర ఆలయంలో అర్చన






**కరీంనగర్, సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ అంగడి బజార్‌లోని మలయాళ సద్గురు సన్యాస ఆశ్రమం గీత మందిరంలో గీత భక్తి సమాజం సభ్యులు భక్తి పూర్వకంగా విశ్వరూప దర్శనం శ్లోకాలు, విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి విష్ణు సేవానంద గిరి స్వామి మాట్లాడుతూ, "మోదీ సనాతన ధర్మ రక్షకుడిగా, కారణ జన్ముడిగా దేశాన్ని గౌరవస్థానానికి తీసుకెళ్లారు. గీతలో చెప్పిన విధంగా కాలానుగుణంగా భగవంతుడు అవతరించి ధర్మ పరిరక్షణ చేస్తాడు. మోదీ పరిపాలనలో దేశ కీర్తి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో గీత భక్తి సమాజం అధ్యక్షుడు బండ సత్తయ్య, కార్యదర్శి ఉప్పల రామేశం, ధార్మిక సంస్థల ప్రతినిధులు, మహిళా భక్తులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాదం వితరణ చేశారు.అలాగే విద్యానగర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శక్తి కేంద్రం ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, జోన్ నాయకులు ఖచ్చు మధు, బొంగోని పరశు రాములు, బూత్ అధ్యక్షులు బండ రాకేష్, చంద్రగిరి వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# నిజాం పాలనకు చరమగీతం పాడిన రోజు

- శాంతినికేతన్‌లో ఘనంగా విమోచన దినోత్సవం



**తెలకపల్లి, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: తెలకపల్లి మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యాలయంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం పరిపాలనకు చరమగీతం పాడుతూ తెలంగాణకు విముక్తి కలిగించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యాలయ ప్రిన్సిపల్ దీప సభాస్తియన్ మాట్లాడుతూ “తెలంగాణ కోసం పోరాడిన యోధుల త్యాగాలతోనే ఈ భూమికి విముక్తి లభించింది. నిజాం పాలనను అణచివేసి తెలంగాణను భారతదేశంలో విలీనం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చిరస్మరణీయమైనది” అని విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ సురేందర్ రావు, ఇంద్ర కుమార్, సి. పరుశరాములు, తిరుపతయ్య, శ్రీను, ఉపాధ్యాయురాలు శివలీల కల్పన, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇదే రోజున భారత ప్రధానమంత్రి జన్మదినం కావడం విశేషం కావున ఉపాధ్యాయులు, విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీజేపీ జిల్లా కార్యదర్శిగా గర్రెపల్లి నారాయణస్వామి



**ఎలిగేడు, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ గ్రామానికి చెందిన గర్రెపల్లి నారాయణస్వామి బీజేపీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. బుధవారం జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ు “గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించి జిల్లా కార్యవర్గంలో అవకాశం కల్పించినందుకు ఆనందంగా ఉంది. రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను” అని తెలిపారు.తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డికు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




**కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్.**

# వినాయకనగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పశ్చిమ జోన్ పరిధిలోని వినాయకనగర్ 362 బూత్‌లో బీజేపీ శక్తి కేంద్రం ఇంచార్జ్ నలహరి లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శీతల రమేష్ చంద్ర, మొగిలి లక్ష్మణ్, పోతు జగదీష్, బండ రాకేష్, చంద్రగిరి వేణు, జోన్ నాయకులు ఖచ్చు మధు, భగత్ సేన సభ్యులు బొంగోని పరశు రాములు, శంకరయ్య, పరశురాములు పాల్గొన్నారు.

# అపురూప కాలనీలో డ్రైనేజీ ప్రారంభం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: 130 డివిజన్ అపురూప కాలనీలో రూ.13 లక్షలతో నిర్మితమైన డ్రైనేజీ ప్రారంభోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక నిధుల ద్వారా మంజూరు చేసిన ఈ పనులకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

# రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగాలి

సిపిఎం నేత పి. అంజయ్య





**యాచారం, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండలంలోని నందివనపర్తి, బర్లశివయ్యనగర్, కుర్మిద్ద గ్రామాల్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య మాట్లాడుతూ ు “రజాకార్, జాగీర్దార్, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ఎర్రజండా నాయకత్వంలో భూమి, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాటం జరిగింది. దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ వంటి వీరులు పోరాటానికి ప్రాణాలు అర్పించారు. 3000 గ్రామాలకు విస్తరించిన ఈ ఉద్యమంలో 4000 మంది కమ్యూనిస్టులు బలిదానం చేశారు. 10 లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులది” అని తెలిపారు.“ఈ పోరాటంలో పాత్ర లేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ చరిత్రను వక్రీకరించి మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం దురదృష్టకరం. దీన్ని తిప్పికొట్టే బాధ్యత మనందరిపై ఉంది” అని అన్నారు.కార్యక్రమంలో ఎం. జంగయ్య, ఎం. సురేష్, శ్రీములు, సత్యం, గోవర్ధన్, సంజీవ్, శ్రీశైలం, మల్లయ్య, శాంతి, హైమావతి, రామకృష్ణ, హరికృష్ణ, శ్రీరాములు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ు “ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. సమాజంలోని అన్ని వర్గాలను సమానంగా అభివృద్ధి ప్రవాహంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా సాగుతోంది” అని పేర్కొన్నారు.

# సాయుధ పోరాటం కమ్యూనిస్టులది, చరిత్రను వక్రీకరించొద్దు

సిపిఐ నేత బుచ్చిరెడ్డి




**డిండి, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
డిండి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ఎదుట బుధవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను బొడ్డుపల్లి వెంకటరమణ, సిపిఐ జెండాను తూం బుచ్చిరెడ్డి ఆవిష్కరించారుఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ు “నైజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ, భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం సామాన్యులు ఎర్రజండా చేతబట్టి పోరాడారు. నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారు. ఈ పోరాటానికి సంబంధం లేని బీజేపీ చరిత్రను వక్రీకరించే కుట్రలు చేస్తోంది. హిందూ - ముస్లిం గొడవలుగా చిత్రీకరించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. ప్రజలు ఈ కుట్రలను తిప్పికొట్టాలి” అని అన్నారు.కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు ఎండీ మైనోద్దీన్, శ్రీరామదాసు కనకాచారి, బొల్లె శైలేష్, నూనె వెంకటేశ్వర్లు, సోమిడి శ్రీనయ్య, ఎలిమినేటి హుస్సేన్, కేశవులు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎనమళ్ళ నవీన్, సూరిగి వినయ్, చక్రి, రాములు, అజయ్ శర్మ, లింగమయ్య, నసీమ్ జానీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల పోషణ శిక్షణ




**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టులో అంగన్వాడీ టీచర్లకు పోషణ బి పడాయి బి పై మూడు రోజుల శిక్షణ సెప్టెంబర్ 15 నుంచి 17 వరకు నిర్వహించారు. పోషణ మాసం లాంచింగ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సబిత మాట్లాడుతూ “నెల రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం పోషణ కార్యక్రమాలు నిర్వహించాలి. 0-3 సంవత్సరాల పిల్లలకు నవ చేతన, 3 -6 సంవత్సరాల పిల్లలకు ఆదర్శ శీలా పై అవగాహన కల్పించాం. అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంపై దృష్టితో పాటు, దివ్యాంగుల పిల్లల సంరక్షణ, పౌష్టికాహారంపై శిక్షణ ఇచ్చాం” అని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా పండుగలకు సమగ్ర ఏర్పాట్లు చేయండి

-ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మానకొండూర్ నియోజకవర్గంలో బతుకమ్మ, దసరా పండుగల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎల్.ఎం.డి కాలనీలోని ప్రజాభవన్ లో ఆరు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జనానికి విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత ఏర్పాట్లు సమన్వయంతో చేయాలి” అని సూచించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు కలసి పనిచేయాలన్నారు.సమీక్షలో ఎంపీడీవోలు వరలక్ష్మి, శ్రీనివాస్, వేముల సురేందర్ రెడ్డి, కె. ప్రవీణ్, తహసీల్దార్లు విజయ్ కుమార్, పార్థసారథి, కె. శ్రీనివాస్ రెడ్డి, జె. నరేందర్, చంద్రశేఖర్, తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జీపీవోలు ఇటీవల బదలీపై వచ్చిన జీపీవోలు బుధవారం ఎల్.ఎం.డి కాలనీలోని ప్రజాభవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

# సేవే శ్రేష్ఠం: అనాధ పిల్లలకు ఉచిత కటింగ్ చేసిన రమేష్



**ఆమనగల్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన రమేష్ కొడిచెర్ల సేవా తత్వాన్ని జీవన ఆశయంగా మలుచుకున్నారు. “ప్రార్థించే పెదవుల కన్నా సేవలందించే చేతులే మిన్న” అనే భావనతో క్షురవృత్తి ద్వారా అనాధాశ్రమాల్లోని పిల్లలకు ప్రతినిత్యం సేవలందిస్తున్నారు.సెప్టెంబర్ 17న భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా కీర్తన ఫౌండేషన్ లో ఉన్న అనాధ పిల్లలకు ఉచితంగా కటింగ్ చేసి, సేవా రూపంలో శుభాకాంక్షలు తెలిపారు. “దైవం మనుష్య రూపేనాం” అన్నట్లు, ఏ సంబంధం లేని పిల్లలకు ప్రేమతో సేవ చేయడం తనకు దైవం ఇచ్చిన వరమని రమేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంస్థ యజమాన్యం రమేష్ సేవలను అభినందించి, ధన్యవాదాలు తెలిపారు. “ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఆశయంతో సమాజానికి సేవలందించాలి” అని రమేష్ సూచించారు. పిల్లలు కూడా ప్రధాని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిద్దిపేట కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**సిద్దిపేట, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం వేడుకలు

**దేవరకొండ సెప్టెంబర్ 17. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున పలు కళాశాలలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ
నిరంకుశ నిజాం పాలన నుంచి ఆపరేషన్ పోలో విముక్తినిచ్చింది. హైదరాబాద్ సంస్థానాన్ని స్వంత జాగీరుగా భావించి, ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా సంస్థానాన్ని పాకిస్థాన్‌లో కలపడమో లేదా స్వతంత్ర దేశంగానో ఉంచుకోవాలనుకున్న నిజాం కలల్ని నాటి ఉపప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ వ్యూహాత్మక ఆపరేషన్ పోలో కల్లలు చేసింది. తన కలలను నెరవేర్చుకునేందుకు ఆధారంగా భావించిన పాక్ సృష్టికర్త మహమ్మద్ అలీ జిన్నా మరణంతో నిజాం రాజు కుదేలైపోయాడు. జిన్నా మరణానికి హైదరాబాదులో సంతాపదినాలు సైతం ప్రకటించాడు. మక్కా మసీదులో నమాజ-ఎ- జనాజా పేరిట సంతాప ప్రార్థనలు కూడా నిర్వహించాడు. ఆ తర్వాత తన ప్రయివేటు సైన్యమైన రజాకార్ల ద్వారా హిందువులను అణచివేసి హైదరాబాద్ సంస్థానాన్ని ముస్లిం రాజ్యంగా మార్చుకోవాలని నిజాం విశ్వప్రయత్నమే చేశాడు. పాకిస్థాన్‌కు ఏకంగా 20 కోట్ల రుణం కూడా ఇచ్చాడు. కానీ, ఆనాటి కేంద్ర హోంమంత్రి సర్దార్ పటేల్ చొరవతో నిజాం నిరంకుశత్వాన్ని, రజాకార్ల దుశ్చర్యలను అరికట్టడానికి భారత సైన్యం సెప్టెంబర్ 13న నిజాం రాజ్యంలో ప్రవేశించింది. ఈ సైనిక చర్యకు “ఆపరేషన్ పోలో” అని పేరు పెట్టారు. పూనా సైనికాధికారి మహారాజా రాజేంద్ర సింగ్ ఆపరేషన్ పోలో బాధ్యతలు చేపట్టారు. ఔరంగాబాద్ నుంచి హైదరాబాద్ వైపు భారత సైనిక దళాలు కదిలాయి. అలాగే విజయవాడ, హైదరాబాద్



జాతీయ రహదారిపై గూరా? రెజిమెంట్ హైదరాబాద్ వైపు కదిలింది. ఈ రెజిమెంటును కోదాడ వద్ద ఎదుర్కొందామని రజాకార్లు ప్రయత్నించినా గూరా?ల ముందు నిలబడలేక అరగంటలోనే తోకముడిచారు. భారత వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు కూడా కదిలాయి. బీదర్ విమానాశ్రయంపై బాంబుల వర్షం కురిపించాయి. హైదరాబాద్, వరంగల్ మధ్య విమానాలు దిగాయి. ఇక మరోవైపు జయంత్ నాథ్ చౌధురి నేతృత్వంలో సైనిక బలగాలు నల దుర్గం, తుల్జాపూర్, ఉమర్ గావ్, ఉమల్ వాడీ, అల్టాపూర్‌ల మీదుగా నిజాం రాజ్యంలో అడుగుపెట్టాయి. హైదరాబాద్‌ను నిజాం ఉక్కు పిడికిలి నుంచి విముక్తం చేసేందుకు జనరల్ చౌధురి సేనలు ముందుకు కదిలాయి. సెప్టెంబర్ 14, 1948 నాటికి భారత సేనలు దౌలతాబాద్, జల్నా, పర్భనీ, మాణిక్ ఖేడ్, కన్నెగావ్‌లను విముక్తం చేశాయి. రజాకార్ రక్కసి మూకల నాయకుడు కాశిం రజ్వీ స్వస్థలమైన లాతూర్, ఔరంగాబాద్, షోలాపూర్‌లలో కూడా నిజాం సేనలు తోక ముడిచాయి. సూర్యాపేటలో కొంత ప్రతిఘటన ఎదురైనప్పటికీ భారత సేనలు అక్కడ కూడా నిజాం సేనల్ని పూర్తిగా మట్టి కరిపించాయి భారత సైన్యానికి ఎక్కడ చూసినా ప్రజలు స్వాగతం పలుకుతూ జేజే కారాలు పలికారు. సెప్టెంబర్ 17, 1948 నాటికి భారత సైన్యం హైదరాబాద్‌ను చుట్టుముట్టింది. అదే రోజు సాయంత్రం నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ యుద్ధ విరమణ చేస్తున్నట్లు ప్రకటన చేశాడు. సెప్టెంబర్ 18వ తేదీ సాయంత్రానికి నిజాం సైన్యాధిపతి మేజర్ జనరల్ సయ్యద్ అహ్మద్ ఎల్ ఇద్రూస్ లొంగిపోతున్నట్లు ప్రకటించాడు. బొల్లారంలో భారత సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకునేందుకు నిజాం ఫర్మానా ఇచ్చాడు. స్వామి రామానంద తీర్థను విడుదల చేశాడు రజాకార్ రాక్షసి మూకల ద్వారా అరాచకాలు చేయించిన కాశిం రజ్వీ చివరి వరకూ హిందువులపై దాడులకు వ్యూహాలు రచిస్తూనే ఉన్నాడు. చివరికి కథ ముగిసిందని తెలుసుకుని జనం తనని కొట్టి చంపకుండా తెలివిగా లొంగిపోయాడు. అతడు చేసిన హత్యలు, దోపిడీలు, అత్యాచారాలకు ఏడేళ్ల కఠిన కారాగారశిక్ష పడింది. ఆ శిక్ష అనుభవించిన తర్వాత తనకు ఇష్టమైన పాకిస్థాన్‌కి వెళ్లిపోయాడు. తర్వాత హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర హోంమంత్రి సర్దార్ పటేల్‌కు స్వాగతం చెప్పడానికి స్వయంగా నిజాం వెళ్లాడు. వంగి సలాములు చేస్తూ తన విధేయతను తెలుపుకున్నాడు. ఆ విధంగా ఆపరేషన్ పోలో విజయవంతమై భారతమాత కంఠంలో భాగ్యనగర ముత్యాల దండను వేసింది. అని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరీ యలమల హేమ సుందర్, భూష రాజు రాకేష్, పొగరాజు అశోక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట వారసులు

**యాదాద్రి,సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ అన్నారు. బుధవారం తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తే సహించబోమని, సాయుధ రైతాంగ పోరాటం వాస్తవ చరిత్ర చెరిగిపోదని, ఆ పోరాట స్ఫూర్తి ఎప్పుడు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో తిరుగుబాటు చైతన్యాన్ని



కలిగిస్తుందన్నారు. మంచి ఉన్నంతకాలం అరుణ పతాకం రెపరెపలాడుతూనే ఉంటుందన్నారు. కమ్యూనిస్టుల పార్టీ పేరు ఉచ్చరించడానికి పాలకులకు భయమని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. 1947 సెప్టెంబర్ 11న రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మాఖ్దు మొయినుద్దీన్ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రోజు నిజాం తాబేధారలుగా, జాగిర్దారులు, దొరలు, దేశముక్లు, భూస్వాములు, విచ్చలవిడిగా దోపిడీ దౌర్జన్యాలు పెట్టి చాకిరికి వ్యతిరేకంగా సమరశంఖం పూరించారన్నారు. 4 వేల మంది అమరులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిజం రాజుని గద్దె దించి తెలంగాణను భారత యూనియన్ లో విలీనం చేశారన్నారు. నాటి కమ్యూనిస్టు నాయకుల పోరాట ఫలితంగానే 10 లక్షల ఎకరా భూమి ప్రజల సొంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గణబోయి వెంకటేష్, నాయకులు చింతల మల్లేష్, ముంతాజ్ బేగం, గౌరవంతుల శ్రీనివాస్, మడుగుల స్వామి, ముదిగొండ బసవయ్య, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, పిన్నం జగన్, నర్సింహా, కృష్ణ, రాములు పాల్గొన్నారు.

# జాతీయ పతాక ఆవిష్కరణ, రక్తదాన శిబిరంతో మోదీ జన్మదిన వేడుకలు

**హుస్నాబాద్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండలంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకుని బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ “మోదీ కేవలం రాజకీయ నాయకుడే కాదు, దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేసే మహానుభావుడు. చిన్న వయసులో టీ అమ్మే బాలుడిగా ప్రారంభించి, దేశ ప్రధానిగా ఎదగడం ఆయన పట్టుదల, కృషికి



నిదర్శనం. ఆయన చేపట్టిన డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఉజ్వల యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలు కోట్లాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయి” అని పేర్కొన్నారు. “మోదీ జన్మదినాన్ని సేవా దినంగా మలచుకోవడం మనందరి బాధ్యత. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే మానవతా సేవ చేయడం ఆయన ఆశయాలకు నిజమైన నివాళి” అని అన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న రక్తదాతలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..

**హాలహర్వి సెప్టెంబర్ 17**
-హాలహర్వి మండల కేంద్రంలో బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు బిజెపి మండల అధ్యక్షుడు బసవరాజ్ హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి సీనియర్ రమేష్, టిడిపి క్లస్టర్ యువ నాయకుడు పాల్ రెడ్డి, వారి ఆద్వర్యంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలతో బళ్ళారి ఆలూరు ప్రధాన రోడ్డుపై కేకును నరేంద్ర మోడీ చిత్రపటాని ఉంచి



కేకును కట్ చేసి ఒకరికొకరు కేకున తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లికార్జున మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు నరేంద్ర మోడీ మరెన్నో చేసుకోవాలని ,దేశ అభివృద్ధి కోసం రాత్రింబగళ్లు దేశం కోసమే ప్రాణాలు అర్పించడానికి కూడా వెనకాడకుండా పోరాడుతున్నారని అలాగే ప్రతి ఒక్కరు దేశం కోసం పోరాడే అవసరం ఎంతైనా ఉందని అన్నారు, ఈ కార్యక్రమానికి బిజెపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ‘మెట్రో’ సెక్యూరిటీ గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు



**హైదరాబాద్,సెప్టెంబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: మెట్రో రైళ్లలో 20 మంది ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ గార్డులుగా ప్రభుత్వం నియమించింది. మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా వారికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందించారు. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతి, వారు ఆత్మగౌరంతో జీవించాలన్నదే సీఎం సంకల్పమన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామన్నారు. కష్టపడి పనిచేస్తే మీకే కాకుండా, ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా మంచి భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ట్రాన్స్‌జెండర్లు ఈ సమాజానికి ఏమాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలి. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారు” అని మంత్రి పేర్కొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శిల్పకళా వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. యజ్ఞ మహోత్సవంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ “సృజనాత్మకత, వృత్తి నైపుణ్యాన్ని అందరూ గౌరవించాలి” అని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, విశ్వకర్మ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే ప్రజాదరణ పొందిన నాయకుడు ప్రధాని మోదీ

**బాస సత్యనారాయణ రావు**

**కొత్తపల్లి, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్తపల్లి మండల కేంద్రంలో సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన నాయకుడు. 2014, 2019, 2024 లో వరుసగా మూడు సార్లు లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన తొలి కాంగ్రెసేతర నాయకుడిగా చరిత్ర సృష్టించారు. 2025 జూలై 24 నాటికి 4078 రోజులు పదవిలో కొనసాగి ఇందిరా గాంధీ రికార్డును అధిగమించారు. ఇప్పటివరకు 18 దేశాల అత్యున్నత పౌర పురస్కారాలు పొందిన ప్రధాని మోదీ, దేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దేందుకు అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారు” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు, మోదీ అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. వివిధ గ్రామాల బూత్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైన ఎలిగేడు విద్యార్థిని

**ఎలిగేడు,సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలిగేడు విద్యార్థిని మీనుగు భూలక్ష్మి, ఈనెల 14న పెద్దపల్లిలోని ట్రినిటీ




ప్రైమరీ స్కూల్‌లో జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 25న నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొననుంది. విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంద్ర దేవేందర్ రావు, ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరెక్టర్ కన్న ప్రణయ్ కుమార్, గ్రామస్తులు అభినందించారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తూప్రాన్ మునిసిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ




**తూప్రాన్,సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. మునిసిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



అనంతరం 1వ వార్డులో స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించబడింది. శుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మునిసిపల్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

## పేదలకు సీఎం సహాయనిధి ఒక వరం

**-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**



**దేవరకొండ సెప్టెంబర్ 17.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బాలు నాయక్,ప్రజా ప్రతినిధులతో కలిసి 306 మంది లబ్ధిదారులకు 1,13,12,200 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కాపాడటం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.
అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఒక వరప్రసాదం. ఇప్పటి వరకు వందలాది కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయని, ప్రతి అర్హుడికి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను అని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ ఆర్థిక సహాయం వల్ల మా కుటుంబానికి పెద్ద ఊరట లభించింది అని అన్నారు. ఈ చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించినందుకు ఎమ్మెల్యే కి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిద అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నేతలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఆర్ కళ్యాణ మండపం ప్రారంభోత్సవం



**బోడుప్పల్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సాయిబావని నగర్ కాలనీలో నిర్మితమైన ఎస్ఆర్ కళ్యాణ మండపం బ్యాంకెట్ హాల్‌ను బుధవారం ప్రారంభించారు. మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుర్రాల వెంకటేష్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ప్రోపరేటర్ అనిల్, వచ్చిన అతిథులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా గుర్రాల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూగతంలో శు భకార్యాల కోసం వేరే ఊర్లకు వెళ్లే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు బోడుప్పల్ పరిధిలో అనేక ఫంక్షన్ హాల్స్ అందుబాటులోకి వచ్చాయని, మినీ బ్యాంకెట్ హాల్ సామాన్య మధ్యతరగతి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు భుక్య సుమన్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బద్దుల శ్రీకాంత్, బిఆర్ఎస్ యూత్ నాయకులు చిప్పల శ్రీకాంత్, గుర్రాల రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**నల్లగొండ ,సెప్టెంబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నల్లగొండలో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో రోడ్లు-భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో గౌరవం వందనం స్వీకరించారు జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర, నిజాం నిరంకుశ పాలనపై పోరాటం, తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమం, భైరాన్‌పల్లి, గుండ్రాంపల్లి వంటి వీరమరణ గాథలు, నల్లగొండ జిల్లాకు ఉన్న ప్రత్యేక స్థానం, త్యాగధనుల ఆత్మగౌరవ పోరాటాలను స్మరించారు. భారత యూనియన్ లో విలీనమై 77 వసంతాలు పూర్తి చేసుకుని 78 సంవత్సరంలో అడుగుతున్న ఈ సందర్భంగా నిజాం నిరంకుశత్వంపై నిప్పు రవ్వల ఎరిసిన త్యాగదరుల పోరాట ఫలితం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని పేర్కొన్నారు ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని ఆకాంక్షిస్తూ అమరులైన రైతాంగ యోధులకు స్వతంత్ర సమరయోధులకు తెలంగాణ అమరవీరులకు శిరస్సు వంచి జోహార్లు అర్పించారు. అమరవీరుల త్యాగ ఫలితంగా లభించిన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో నల్లగొండ జిల్లా పోషించిన కీలక పాత్రను గుర్తుచేస్తూ, నూతన తెలంగాణకు ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రజాప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ, రైతుల రుణమాఫీ, ఉద్యోగ నియామకాలు వంటి అనేక కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని వివరించారు.జిల్లా స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు కొనసాగింపు, నర్సింగ్ కళాశాల, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో కొత్త కోర్సులు, బైపాస్ రోడ్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, ఏఎంఆర్పీ కాలువ లైనింగ్, మూసీ ప్రాజెక్టు వంటి అంశాలను ప్రస్తావించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,ఎస్పీశరత్ చంద్ర పవార్, ఎమ్మెల్యేలు బాలు నాయక్ ,వేముల వీరేశం, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, ఆర్డీవో అశోక్ రెడ్డి , జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు

**నల్లగొండ,సెప్టెంబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా కార్యాలయంలో జరిగిన సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆనాటి పోరాట యోధులకు, అమరవీరులందరికీ బిఆర్ఎస్ పార్టీ తరపున నివాళులు అర్పిస్తున్నాం అని ఆయన తెలిపారు.తెలంగాణ అంటేనే త్యాగాల గడ్డ, పోరాటాల అడ్డ. ఆనాటి సాయుధ రైతాంగ పోరాటం నుంచి మొదలుకొని 1969 తెలంగాణ ఉద్యమం, ఆ తర్వాత జరిగిన కేసీఆర్ గారి ఆధ్వర్యంలోని ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమం... అన్నింటినీ తెలంగాణ చూసింది అని ఆయన గుర్తు చేశారు.రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి తెలంగాణ బిడ్డలు అడుగుపెట్టిన రోజు ఇది కొంతమంది దీనిని



విమోచనమని, విలీనం అని అంటున్నారని వేలాది మంది ఆనాటి రాచరిక వ్యవస్థపై పోరాటం చేశారని వారిలో పోచాకలి ఐలమ్మ, షేక్ బందగి, రావి నారాయణరెడ్డి వంటి అద్భుతమైన అమరవీరులను ఈ తెలంగాణ కన్నది అని ఆయన తెలిపారు.తెలంగాణలో మరోసారి సంక్షేమ, అభివృద్ధి రాజ్యం రావాలని, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామిక రాజ్యం రావాలని కేసీఆర్ గారి ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటాం అని తెలిపారు.ఒకవైపు రైతన్నలు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఒలింపిక్స్ గురించి మాట్లాడుతున్నది అని ఆయన అన్నారు.ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పైన భారత రాష్ట్ర సమితి పోరాడుతూనే ఉంటుంది అని ఆయన తెలిపారు.ఈ రోజును సమైక్య దినోత్సవంగా జరుపుకుందాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు , బిఆర్ఎస్ పార్టీ నేతలు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ,పార్టీ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, కటికం సత్తయ్య గౌడ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం




**సరూర్‌నగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. “జై తెలంగాణ – జై భారత్” నినాదాలతో వేదిక మార్మోగింది. నాయకులు మాట్లాడుతూతెలంగాణ విమోచన దినం ప్రజల త్యాగానికి, ధైర్యానికి గుర్తుగా జరుపుకోవాల్సిన చారిత్రక ఘట్టమని, ప్రజాస్వామ్యం కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, నడికుడ యాదగిరి, అనిత ప్రభాకర్, రమాదేవి, శ్రీనివాస్ పోరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, నవార్ శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, రావుల మల్లేష్, దాల సందీప్, కుంటి భాస్కర్, అగ్రిసెట్టి సైదులు, కొంత మురళీధర్ రెడ్డి, జగదీశ్వర్ రాజు, లోకం నర్మదా పద్మ, లోకం శ్రీనివాస్ గౌడ్, మంగపతి నాయక్, సామ సుధాకర్ రెడ్డి, శీను నాయక్, బంగారు రాహుల్, క్యారగారి అరవింద్, కందికంటి కిరణ్ గౌడ్, రమేష్ నాయక్, బంగారు సురేష్, రోహిత్ రెడ్డి, బిట్టు, చైతన్య, అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్పొరేషన్ ప్రతినిధులు, శక్తి కేంద్రం బూత్ అధ్యక్షులు, మహిళా మోర్చా, బీజేవైఎం కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై జాతీయ జెండాకు గౌరవం తెలిపారు.

## వరంగల్ తూర్పులో జాతీయ జెండా ఆవిష్కరణ



**వరంగల్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గ, రంగసాయిపేట ప్రాంతాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని అమరులకు నివాళులర్పించారు.జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, బన్నా ప్రభాకర్, బైరి మురళీకృష్ణ, బాకం హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, మార్టిన్ లూథర్, కందిమల్ల మహేష్, ఎర్ర గొల్ల భరత్ వీర్, కోమాకుల నాగరాజు, కంది క్రాంతి, పెద్ది నవీన్ తదితరులు పాల్గొన్నారు.కాశిబుగ్గలో సముద్రాల పరమేశ్వర్, రమణారెడ్డి, మామిడాల సతీష్, బొడ్డు రాకేష్, కోట సతీష్, మడిపల్లి నాగరాజు, మారుమూల ప్రవీణ్ పాల్గొన్నారు.రంగసాయిపేటలో తాళ్లపల్లి అర్జున్, కర్నే రవీందర్, బక్కీ రంజిత్, అంకాల జనార్ధన్, పరమేష్, నవీన్ రెడ్డి, సురేందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదినం, తెలంగాణ విమోచన దినం ఘనంగా నిర్వహించిన బీజేపీ



**గంగాధర, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మధురనగర్ గ్రామ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బూత్ అధ్యక్షుడు ముదాం అనిల్ నేతృత్వంలో కేక్ కట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదలా భాస్కర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అదే గ్రామంలో బూత్ అధ్యక్షుడు వేముల గంగయ్య ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తూమ్ నారాయణ, వొడ్నాల రాజు, అర్ష రాజు, తూమ్ కరుణాకర్, దయ్యాల ప్రణయ్ కుమార్, పెంచాల రాములు, బైరి ప్రభాకర్ రెడ్డి, ఆదిపెల్లి పృథ్వి గౌడ్, గాలిపెల్లి శ్రీనివాస్, పెరుక భాస్కర్, గుండా అఖిల్, బల్వాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గీతాలాపన, గురుపౌర్ణమి, మోదీ జన్మదినం కార్యక్రమాల్లో ఎంపీ ఈటల



**నాచారం, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హెచ్.యం.టీ నగర్ హెచ్.యం.డి.ఏ పార్క్‌లో జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.
కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సినీ నటుడు సుమన్, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొన్నారుబాలానగర్ శ్రీ జ్ఞానసాయి మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చరబండ రాజు కాలనీలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో 32వ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్నారు.బోయినపల్లిలో మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూమెంటల్ డిసేబుల్ పిల్లల సమస్యలపై రీసెర్చ్ పెరగాలని, కేంద్ర ప్రభుత్వం సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. జన్ ధన్, డిజిటల్ పేమెంట్ వంటి మార్పులు మోదీ హయాంలో సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో మేజర్ రాజ్ కుమార్, సంజయ్ సింగ్, కొల్లి నాగేశ్వరరావు, నర్మదా మల్లికార్జున, దీపికా, శేఖర్ యాదవ్, మాణిక్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పిట్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతల తీవ్ర విమర్శలు




**హనుమకొండ, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని, అభివృద్ధిపై సమాధానం చెప్పలేక విమర్శలకు దిగజారుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కడియం శ్రీహరి, రాజయ్య విషయంలో బీఆర్ఎస్ తీరుపై ప్రశ్నలు సంధించారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు కనిపిస్తున్నాయని తెలిపారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూబీజేపీతో ఒప్పందం చేసుకుని విమర్శలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు.కే ఆర్ నాగరాజు మాట్లాడుతూపింక్ గొర్రెలు విద్యార్థుల బలిదానాలను మర్చిపోయి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, అజీజ్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీపై నిరసన తెలిపిన యువత



**కందుకూరు, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కందుకూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.
11 సంవత్సరాల పాలనలో రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయలేదని, యువతను మోసం చేశారని మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ విమర్శించారు. కార్యక్రమంలో బంటారం శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఫయాజ్, కొత్తగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు బురాన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం, మోదీ జన్మదినం వేడుకలు



**ఇల్లందకుంట, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్):**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని గరుడ చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరులకు నివాళులర్పించారు. 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా తెలంగాణను భారతదేశంలో విలీనం చేసిన చరిత్రను గుర్తు చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని 75 యూనిట్ల రక్తదాన శిబిరం నిర్వహించారు. బీజేపీ కార్యకర్తలు, యువత, నాయకులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆకుల రాజేందర్, గుత్తికొండ రాంబాబు, తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఎండీ షఫీ, నల్ల లింగారెడ్డి, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి, రావుల విజయ్ బాబు, మురహరి శంకర్, ఉప్పు దుర్గయ్య, చదువు సాయిరెడ్డి, ఇంగ్లే రమేష్, తిప్పరబోయిన సమ్మయ్య, కొక్కుల దేవేందర్, చిట్ల శ్రీనివాస్, రేణుకుంట్ల సంజీవ్, మద్దూరి మల్లేష్, విజయగిరి శ్రీనివాస్, ఏడ్ల తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, జంగం సమ్మయ్య, శ్రీరాముల రమేష్, పుట్ట శ్రీధర్, సురేష్, శానవేనా శ్రీనివాస్, మాదాసు మొగిలి, మోతె స్వామి, మేకల మురళి, దేవేందర్, రామ్ శివ, రాధారపు ఐలయ్య, కోడం భరత్, కోడం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**జమ్మికుంట, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.రక్తదాన శిబిరాన్ని తహశీల్దార్ నల్లా వెంకట్ రెడ్డి ప్రారంభించి, యువ రక్తదాతలను అభినందించారు. రక్తదానం ద్వారా ప్రాణాల రక్షణ సాధ్యమవుతుందని, ఇది పునర్జన్మకు సమానమని పట్టణ అధ్యక్షుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆకుల రాజేందర్, ఇటుకాల స్వరూప, బచ్చు శివన్న, కైలాసకొటి గణేష్, మ్యాదరి శంకర్, కుంబాల వెంకట్ రాజాం, ఉడుగుల మహేందర్, మురికి మహేష్, కొలకాని అరవింద్, దేవరాజు, మేడిపల్లి మహేష్, సత్యనారాయణ, రోషన్ తదితరులు రక్తదానం చేశారు.

## మహిళా డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి పుస్తక విరాళం



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి సివిల్ సర్వీస్, పోటీ పరీక్షల కోసం అవసరమైన పలు విలువైన పుస్తకాలను ఆచార్యురాలు యన్. రమాదేవి ఉచితంగా అందించారు. ప్రభుత్వ పాలన, చరిత్ర, భౌగోళికం, కంప్యూటర్ సైన్స్, ఆంగ్లం, కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై ఆధారిత పుస్తకాలను విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తెచ్చారు. పుస్తక ప్రదర్శనను కళాశాల ప్రధానాచార్యురాలు ప్రొఫెసర్ డా. డి. వరలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమాన్ని గ్రంథాలయ మరియు సమాచారశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రంథపాలకుడు ఎం.డి. హాఫీస్ మియా, డా. వి. లక్ష్మన్ రావు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని 130 డివిజన్ అపురూప కాలనీలో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎం.ఎస్. వాసు, విజయందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ 132 డివిజన్ అధ్యక్షుడు జోగిని రాజు, సత్తిబాబు, విగ్నేష్ ముదిరాజ్, గిరిబాబు, మారుతీ నాయుడు, సత్యనారాయణ, బబ్లు, చందు, రాహుల్, కళ్యాణి శ్రీనివాస్, దేవి, పుష్ప, భారతి రెడ్డి, నార్లకాంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, ప్రభాకర్ రెడ్డి, పాపయ్య దొర, కూన మహేష్, నాగదీప్, వెంకట్, శ్రీకాంత్, మహేష్, శ్రవణ్, శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి, విశ్వకర్మ యజ్ఞంలో మన్నే రాజు



**సూరారం, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
129 డివిజన్ న్యూ శివాలయనగర్‌లో శ్రీ విరాట పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆలూరి వెంకట శేషాచారి ఆధ్వర్యంలో జయంతి, విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ పాల్గొని ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో కేశవాచారి, వేణు చారి, ఆంజనేయులు చారి, శ్రీనివాస్ చారి, జంగా చారి, నాగప్ప చారి, వెదురుపర్తి వెంకటేశ్వరరావు, భాస్కర్ చారి, వల్లూరి ప్రసాద్ చారి, కనక రత్నం చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ



**దుండిగల్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహశిల్దార్ సయ్యద్ మతీన్, రెవెన్యూ ఆఫీసర్ జి. ప్రభాకర్, మేనేజర్ బి. లక్ష్మయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ బి. సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛతా ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించడంతో పాటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గందిమైసమ్మ –మేడ్చల్ రోడ్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించి, భవిష్యత్తులో చెత్త వేయకుండా చర్యలు చేపట్టారు. రహదారిపై చెత్త వేస్తే ఫైన్ విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## తెలంగాణ రైతాంగ పోరాటం చరిత్రను వక్రీకరించొద్దు: మల్లారెడ్డి



**హుస్నాబాద్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కుల, మతాలకు అతీతంగా సాగిన ప్రజా ఉద్యమమని, దాన్ని మతోన్మాద శక్తులు వక్రీకరించడాన్ని ప్రజలు తిప్పికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన పోరాట వార్షికోత్సవంలో అనబేరి ప్రభాకర్ రావు చిత్రపటానికి నివాళులర్పించారు.నైజాం, రజాకార్లు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడిన కమ్యూనిస్టులు పది లక్షల ఎకరాల భూములు పంచారని, 4000 మంది ప్రాణాలర్పించి ప్రజల హక్కులను సాధించారని తెలిపారు.భూసంస్కరణ చట్టం అమలుతో పేదల చేతుల్లో భూములు చేరాయని, నేడు లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు పేదలకు పంచడంలో పాలకులు వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు.కార్యక్రమంలో రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, వెంకట మావో, రవికుమార్, తిప్పారపు శ్రీనివాస్, గూగులోతు శివరాజ్, నాగరాజు, కొయ్యడ కొమురయ్య, బానోతు రాజు నాయక్, సాయి, చరణ్, గిరిధర్ రావు, బాబీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో జాతీయ పతాకావిష్కరణ



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి.
నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న బాధలను గుర్తు చేస్తూ, ఈ దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దేవేందర్ యాదవ్, ఆడెపు రవీందర్, పొన్నాల తిరుపతిరెడ్డి, శీలం రాజు, బర్కం లక్ష్మి, బర్కం నవీన్ యాదవ్, నాగుల శ్రీనివాస్, దుమాల శ్రీకాంత్, వైశాలి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ మహిళా కాంగ్రెస్ టౌన్ అధ్యక్షురాలిగా వెన్నం రజిత రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ టౌన్ అధ్యక్షురాలిగా వెన్నం రజిత రెడ్డి నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి చేతులమీదుగా ఆర్డర్ కాపీ అందుకున్నారు. ఈ సందర్భంగా రజిత రెడ్డి మాట్లాడుతూనియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ, మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని, త్వరలోనే అన్ని డివిజన్ కమిటీలు పూర్తి చేస్తానని పేర్కొన్నారు.

## మోదీ జన్మదినం సందర్భంగా మహేశ్వరంలో 75 యూనిట్ల రక్తదానం



**మహేశ్వరం, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు యాదేశ్, యువమోర్చ అధ్యక్షుడు శ్రవణ్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 75 మంది యువకులు రక్తదానం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, అసెంబ్లీ ఇంచార్జి అందేలా శ్రీరాములు, సేవా పక్వడా కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్, కిసాన్ మోర్చా జాతీయ సభ్యుడు పాపయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్, ముత్యం, దేశ్య నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, సేవా పక్వడా కన్వీనర్ మాధవ చారి, సహా కన్వీనర్ యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.సీనియర్ నాయకులు అశోక్, శ్రీధర్ రెడ్డి, హన్మంతు నాయక్, నాగరాజు, మాజీ సర్పంచ్‌లు రఘుపతి, శంకర్, శ్రీనివాస్, ఎంపీటీసీ కృష్ణ నాయక్, యువమోర్చ నాయకులు రఘు గౌడ్, ప్రకాష్ మాధవ్, ఉపేందర్, చింటూ, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ




**మహేశ్వరం, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మహేశ్వరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, డైరెక్టర్లు యాదయ్య వెంకటరెడ్డి, పాండురంగారెడ్డి, ప్రశాంత్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, సురేందర్, యుగేందర్ గౌడ్, పుష్ప, దర్శన్, జావిద్, బిక్షపతి పాల్గొన్నారు. ఏఎంసీ సెక్రటరీ సుజాత, ఏడిఏ సుధారాణి, ఎం.ఏ.ఓ నాగమణి తదితర అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సుల్తాన్‌పూర్ గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధరణ



**సరూర్‌నగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ ప్రజలకు శుభవార్త. గత ఆరు సంవత్సరాలుగా నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సేవలు ఈ రోజు నుండి తిరిగి ప్రారంభమయ్యాయిగ్రామ ప్రజల తరఫున అనేకసార్లు చేసిన ప్రయత్నాలకు ఫలితంగా, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు మిదని డిపో అధికారులతో చర్చించి, ప్రజల అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో రాళగుండం రామకృష్ణ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఆయన నిరంతర కృషి, పట్టుదల వల్లే బస్సు తిరిగి అందుబాటులోకి వచ్చింది. గ్రామ ప్రజలు మిదని డిపో మేనేజర్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
ఈ బస్సు సౌకర్యం పునరుద్ధరణను ప్రజలు తమ సౌలభ్యం కోసం సాధించిన గొప్ప విజయంగా భావిస్తున్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**కందుకూర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని గుమ్మడవెల్లి గ్రామంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
బూత్ అధ్యక్షులు తాళ్ల విష్ణు గౌడ్, నాగటి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఏకుల మల్లేష్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ఈ దినాన్ని "తెలంగాణ విమోచన దినం"గా అధికారికంగా ప్రకటించిందని నాయకులు తెలిపారు . కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ గౌర వెంకటేష్, మాజీ అధ్యక్షులు అజిలాపురం వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, కొత్త నరసింహ, ఏకుల లింగం, ఉండేల మహేందర్, ఉండేలా యాదగిరి తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలనలో సమాజం భాగస్వామ్యం కావాలి

-మహానంది, సీఎంఓ ప్రతాప్ రెడ్డి, ప్రజ్వల కోఆర్డినేటర్ అంబర్ సింగ్



**వనపర్తి, సెప్టెంబర్ 17 ( నీలగిరి సెక్స్ ప్రెస్):**
మానవ అక్రమ రవాణాను నిర్మూలించడం సమాజం మొత్తం బాధ్యత అని జిల్లా సీఎంఓ ప్రతాప్ రెడ్డి, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ట్రైనింగ్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి ఆధ్వర్యంలో వనపర్తి ఉర్దూ మీడియం జడ్పీ హైస్కూల్‌లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏఎంఓ మహానంది మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అమ్మాయిలు, మహిళల జీవితాలను దారుణంగా ప్రభావితం చేస్తోందన్నారు. పాఠశాల స్థాయిలో పేరెంట్స్ మీటింగ్స్ ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ ట్రాఫికింగ్ వేగంగా విస్తరిస్తున్నందున పిల్లలు మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మాయమాటలు చెప్పి ఉద్యోగం, సినిమా అవకాశాలు చూపించి అమ్మాయిలను పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో విక్రయిస్తున్న వాస్తవాలను గుర్తించి సమాజం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అంబర్ సింగ్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ప్రారంభ దశలోనే అడ్డుకుంటే ఆడపిల్లలను రక్షించవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు ప్రజ్వల సంస్థ ద్వారా 32 వేల మంది మహిళలు, పిల్లలు రక్షించబడ్డారని చెప్పారు. వీరిలో ఎక్కువగా చిన్నారులు, యువతులే ఉన్నారని వివరించారు. సైబర్ ట్రాఫికింగ్ సమస్య తీవ్రంగా పెరుగుతోందని, విద్యార్థులు అనవసరంగా అప్లికేషన్ల ద్వారా ఫొటోలు, వీడియోలు పంపడం వలన సెక్స్ ట్రాఫికింగ్‌కు గురయ్యే అవకాశాలు అధికమవుతున్నాయని హెచ్చరించారు. జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు సిబ్బంది ఈ అంశంపై అవగాహన కలిగి ఇతరులకు తెలియజేయాలని సూచించారు.శిక్షణలో మానవ అక్రమ రవాణా పద్ధతులు, లైంగిక వ్యాపారం, బాధితులపై ప్రభావాలు, సైబర్ ఆధారిత అక్రమ రవాణా, సంబంధిత చట్టాలు వివరించడంతో పాటు సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్‌ఫ్రీ నంబర్లు (1098, 100, 181, 1930) గురించి వివరించారు. బాలబాలికలపై జరుగుతున్న లైంగిక నేరాలను నివారించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎలా వ్యవహరించాలి అన్న అంశంపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ మహానంది, సీఎంఓ ప్రతాప్ రెడ్డి, ప్రజ్వల కోఆర్డినేటర్ అంబర్ సింగ్, ప్రజ్వల సిబ్బంది కృష్ణవేణి, కేజీబీవీ నుండి శ్రీలత మేడమ్, పాఠశాలల సబ్జెక్ట్ టీచర్లు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ పూజ మహోత్సవం



**మహేశ్వరం, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తుమ్మలూరు గ్రామంలో విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వకర్మ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.
జై విశ్వకర్మ నినాదాలతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడారి జంగయ్య యాదవ్, మద్ది కరుణాకర్ రెడ్డి, కబడి చైర్మన్ ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి, సిహెచ్ మహేందర్ రెడ్డి, పులిగిల్ల గోవర్ధన చారి, కటికల శ్రీహరి, విద్యాసాగర్ రెడ్డి, తుమ్మలూరు సెక్రటరీ అలివేలు, ఏఎస్ఐ రమేష్, ఎం.డి. మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.అన్నప్రసాద దాతలుగా వేములకొండ కృష్ణాచారి, వేములకొండ కలమ్మ, పాలోజు కుమార చారి, పాలోజు సంధ్య సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు పాలోజు శంకరాచారి, ప్రధాన కార్యదర్శి వేములకొండ ప్రసాద్ చారి, ఉపాధ్యక్షుడు పాలోజు అశోక్ చారి, కోశాధికారి పాలోజు వీరాచారి, ప్రచార కార్యదర్శి పాలోజు యాదయ్య చారి, పాలోజు రవీందర్ చారి, పాలోజు కృష్ణ చారి, వేములకొండ బాలా చారి, పాలోజు మధు చారి, పాలోజు శివచారి, పాలోజు మాధవాచారి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విశ్వకర్మ పూజ వేడుకల్లో నరసింహచారి



**కందుకూరు, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాచులూరు గ్రామంలో శ్రీ విరాట్ విశ్వకర్మ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైనమిక్ లీడర్ దంతోజి నరసింహచారి మాట్లాడుతూవిశ్వకర్మ భగవానుడు వేదాలలో సృష్టికర్తగా, దేవశిల్పిగా, విశ్వనిర్మాతగా గౌరవించబడుతున్నారని తెలిపారు. ఋగ్వేదం, యజుర్వేదం, అథర్వవేదం, సామవేదం అన్ని వేదాలు విశ్వకర్ముని సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు, సర్వకర్తగా వర్ణిస్తున్నాయని వివరించారు.
ఆయన దేవతలకు ఆయుధాలు, యజ్ఞ వేదికలు, రథాలు, విమానాలు నిర్మించిన శిల్పి అని, "విశ్వకర్మణే పూరుషాయ" అనే వేద వాక్యం ద్వారా ఆయన మహిమను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వేద సారాంశంగా విశ్వకర్ముడు సృష్టి, స్థితి, లయలకు మూలాధారం అని, ఆయనను స్తుతించే యజ్ఞాలు వేదాల్లో ప్రస్తావించబడ్డాయని పేర్కొన్నారు.

## వైశ్య భవన్‌లో మోదీ జన్మదిన రక్తదాన శిబిరం



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ వైశ్య భవన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.
కళ్యాణ్ చంద్ర, కొమ్మర రవీందర్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, పైడి ప్రసాద్, నిరంజన్, కూర సంతోష్, గౌరీశెట్టి సాయి రామ్, గంప వెంకటేష్, సోమ మహేష్ తదితరులు రక్తదానం చేశారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బి ప్రవీణ్ రావు, దుబాల శ్రీనివాస్, సంపత్, తణుకు సాయి, పాదం శివరాజ్, కైలాస నవీన్, బోడ్ల శ్రీరాములు, శ్రవణ్, ఏవీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.ప్రధాని మోదీ సేవా దృక్పథాన్ని అనుసరిస్తూ, రక్తదానం ద్వారా ప్రజలకు మానవీయ సేవ అందించడమే లక్ష్యమని నేతలు పేర్కొన్నారు.

# క్రిష్ 4'లో రష్మిక మందన్నా..

## బీ-టౌన్‌లో వైరల్ అవుతున్న క్రేజీ న్యూస్!

బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం క్రిష్ 4. ఈ సినిమాతోనే హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4కి హృతిక్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు రూ.700 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో కథానాయికకు సంబంధించి ఒక క్రేజీ వార్త బీ టౌన్‌లో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్నా నటించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. అయితే, ఇది ఇంకా అధికారికంగా ధృవీకరించబడలేదు.కొన్ని బాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, క్రిష్ 4 టీమ్ రష్మికను ఒక కీలక పాత్ర కోసం సంప్రదించిందని ఆమె కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. గతంలో 'క్రిష్' ఫ్రాంచైజీలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటించారు. అయితే ఈసారి మేకర్స్ కొత్త హీరోయిన్ కోసం చూస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే రష్మిక పేరు వినిపిస్తుంది.






# ఓటీటీలోకి రాబోతున్న హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'సిన్నర్స్'..

## స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!



హాలీవుడ్ బ్లాక్ బస్టర్ హారర్ చిత్రం 'సిన్నర్స్' ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం సెప్టెంబర్ 18 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో మరియు బుక్‌మైషో స్ట్రీమ్‌లో అద్దెకు అందుబాటులో ఉన్నప్పటికీ తాజాగా జియోలో ఉచితంగా అందుబాటులోకి రాబోతుంది.హాలీవుడ్ నటుడు మైఖేల్ బి. జోర్డాన్ ఈ సినిమాలో ప్రధాన పాత్రలో నటించగా.. హైలీ స్టెయిన్‌ఫీల్డ్, మైల్స్ క్యాటన్, జాక్ ఓ'కొన్నెల్, జేమీ లాసన్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ర్యాన్ కూగ్లర్ దర్శకత్వం వహించగా.. లుడ్విగ్ గోరాన్సన్ సంగీతం అందించాడు. ఏప్రిల్ 18, 2025న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా $350 మిలియన్లకు పైగా వసూలు చేసింది. అయితే చాలా రోజులుగా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ఊరిస్తున్న ఈ చిత్రం ఎట్టకేలకు ఓటీటీ స్ట్రీమింగ్ తేదీని అనౌన్స్ చేసింది. జియో హాట్‌స్టార్‌లో రేపటినుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా ఇద్దరు కవల సోదరుల చుట్టూ తిరుగుతుంది. స్మోక్, స్టాక్ అనే కవల సోదరులు తమ సొంత పట్టణానికి తిరిగి వచ్చిన అనంతరం అక్కడ జరిగిన పరిణామలు ఏంటి అనేది ఈ సినిమా కథ.

# మిరాయ్ దూకుడు..

## ఐదు రోజుల్లో వంద కోట్ల క్లబ్‌లోకి..!

యంగ్ హీరో తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుత విజయాన్ని నమోదు చేస్తూ, 100 కోట్ల గ్రాస్ మార్కును దాటేసింది. విడుదలైన 5 రోజులలోపే ఈ రికార్డును అందుకోవడం చిత్ర పరిశ్రమను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఫాంటసీ, యాక్షన్, సూపర్ హీరో జానర్‌ల మేళవింపుతో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి రోజు నుండి హౌస్‌ఫుల్ షోస్‌తో నడుస్తున్న ఈ చిత్రం 5 రోజుల్లో వంద కోట్ల గ్రాస్ వసూళు సాధించడం విశేషం. అమెరికా బాక్సాఫీస్ వద్ద $2 మిలియన్ మార్క్‌ను క్రాస్ చేసింది. ఇండియాలో మంగళవారం ఒక్కరోజే లక్షకుపైగా టికెట్ల అమ్మకం జరిగింది.'హనుమాన్' బ్లాక్‌బస్టర్ తర్వాత తేజ సజ్జా మరోసారి తన సత్తా చాటాడు. స్టార్ హీరోలు మాత్రమే సాధించగల స్థాయిలో వసూళ్లను సాధిస్తూ అదరగొడుతున్నాడు. కంటెంట్ సెలెక్షన్, కమిట్‌మెంట్‌కి తగిన ప్రతిఫలం అందుకుంటున్నాడు. మిరాయ్ విజయానికి మూల కారణాలుగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని అందించిన విజువల్ ట్రీట్, నిర్మాత టి.జి. విశ్వ ప్రసాద్ భారీ నిర్మాణ విలువలు, తేజ సజ్జా డెడికేషన్, అదిరిపోయే పెర్ఫార్మెన్స్, మనోజ్ మంచు విలన్ పాత్రలో పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ ముఖ్య కారణాలుగా చెప్పవచ్చు. తేజ-మనోజ్ మధ్య యాక్షన్ సీన్‌లు సినిమాకు అదనపు బలాన్ని చేకూర్చాయి. ఈ కాంబినేషన్ యువతను విశేషంగా ఆకట్టుకుంటోంది. మిరాయ్‌లోని ఫాంటసీ ఎలిమెంట్స్, విజువల్స్ పాన్ ఇండియా ప్రేక్షకులకు కనుల విందుగా మారాయి. సాధారణంగా 100 కోట్లు సాధించడం స్టార్ హీరోలకు మాత్రమే సాధ్యమని భావించే కాలంలో, తేజ సజ్జా లాంటి యువ హీరో ఈ రికార్డు నెలకొల్పడం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇది తెలుగు సినిమాకే గర్వకారణమని వారు చెబుతున్నారు. ఇప్పటికే 100 కోట్ల క్లబ్‌లో చేరిన 'మిరాయ్', రాబోయే రోజుల్లో 200 కోట్ల వసూళ్ల దిశగా దూసుకెళ్లే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ సినిమా విజయంతో తేజ సజ్జా తనకంటూ ప్రత్యేకమైన సూపర్ హీరో ఇమేజ్‌ను పాన్ ఇండియా స్థాయిలో ఏర్పర్చుకున్నాడు. మొత్తంగా, 'మిరాయ్' విజయం తెలుగు సినిమా స్థాయిని మరింత పెంచింది అని చెప్పవచ్చు. అంతేకాకుండా తేజ సజ్జా నేమ్ ఇప్పుడు కంటెంట్ విత్ కమర్షియల్ సక్సెస్‌కి మారుపేరుగా మారుతోంది.



# శ్రియా వల్లనే కలసి వచ్చిందన్న తేజసజ్జా

## వందకోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్ మూవీ

యంగ్ హీరో తేజ సజ్జా నటి శ్రియా శరణ్‌పై ప్రశంసలు కురిపించారు. తనది ఈ సినిమాలో అమ్మ పాత్ర కాదు.. ఈ కథకు అమ్మ పాత్ర అని అన్నారు. ఆమె వల్లే ఈ సినిమాకు లక్ కలిసొచ్చిందన్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ కథానాయిక. మంచు మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఇటీ-వల విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన విజయోత్సవాల్లో తేజ సజ్జా మాట్లాడారు. తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు- సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశంతోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్లు- తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్‌లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటు-ందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్ట్‌లో వాడలేకపోయామన్నారు.. సెకండ్ పార్ట్ కోసం కొన్ని ఐడియాలు సిద్ధంగా ఉన్నట్లు- చెప్పారు.

# గోల్డెన్ కలర్ చీరలో గార్జియస్‌గా దివ్య భారతి..

## కవితలు రాస్తున్న కుర్రాళ్ళు



బ్యాచిలర్ సినిమాతో కన్నడ సినీరంగంలోకి అడుగుపెట్టింది దివ్యభారతి. మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇక ఇందులో రొమాంటిక్ సీన్లతో రెచ్చిపోయి నటించింది. దాంతో ఈ ముద్దుగుమ్మకు విపరీతమైన క్రేజ్ ఉంటుంది. తొలి సినిమాతోనే ఈ అమ్మడు కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. బ్యాచిలర్ చిత్రంలో సుబ్బలక్ష్మీ పాత్రకు తన నటనతో ప్రాణం పోసింది. ఇందులో జీవీ ప్రకాష్ హీరోగా నటించాడు. ఆ తర్వాత కన్నడలో పలు చిత్రాల్లో నటించింది ఈ అమ్మడు. 1992 జనవరి 28న కోయంబత్తూరులో జన్మించింది దివ్యభారతి. బ్యాచిలర్ మూవీ తర్వాత జర్నీ అనే వెబ్ సిరీస్ చేసింది. ఇక ఇప్పుడు తమిళ, తెలుగు భాషల్లో కలిపి ఏకంగా ఐదు సినిమాలు లైన్‌లో పెట్టింది. ఆచితూచి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది.సుడిగాలి సుధీర్ హీరోగా తెరకెక్కుతున్న 'G.O.A.T -Greatest Of All Time ' అనే చిత్రంతో దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాతోనే ఆమె తెలుగు తెరకు పరిచయం కాబోతుంది. కానీ ఈ సినిమా షూటింగ్ దశలోనే ఉంది. ఈ సినిమా రిలీజ్ ఎప్పుడనేది ఇంకా అనౌన్స్ చేయలేదు.అలాగే తమిళంలో ఇటీవలే విజయ్ సేతుపతి నటించిన మహారాజా చిత్రంతో సూపర్ హిట్ అందుకుంది. ఈ బ్యూటీ ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.